RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 376 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## ఎర్రవల్లి భూముల సర్వేలో

# మరో ట్విస్ట్



- 180 ఎకరాలు మావేనంటున్న రైతులు!
- ఎర్రవల్లి 325 సర్వే నంబర్‌పై కొనసాగుతున్న పరిశీలన
- మొత్తం 388 ఎకరాల భూములపై అధికారుల సర్వే
- 180 ఎకరాలు తమవేనంటున్న వెంకటాపూర్ రైతులు
- పాత ఖాస్రా, సేత్వార్ రికార్డులు పరిశీలించాలని డిమాండ్
- ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజ్‌పూర్ హద్దుల పరిశీలన
- రైతులకు నోటీసుల తర్వాత ఎంజాయ్‌మెంట్ సర్వే



## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

- 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు'
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ
- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

- తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోం
- నగదు మాత్రమే తీసుకుంటాం
- రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే




# కొత్త గేట్‌వే

# విమానాశ్రయం

- వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోంది
- బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ వరంగల్ విమానాశ్రయం కలను నిజం చేయలేకపోయింది
- వరంగల్ ఎయిర్‌పోర్టుకు పేరు సూచించాలన్న రేవంత్ రెడ్డి
- రెండు పేర్లను సూచించిన సందీప్‌రెడ్డి వంగా
- వరంగల్ మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని రేవంత్‌రెడ్డి కోరారు
- విమానాశ్రయానికి తాను రెండు పేర్లను సూచించాలనుకుంటున్నానని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెలిపారు.



హైదరాబాద్

వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను 3 ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే 2 ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. మామునూరులో రానున్న కొత్త ఎయిర్‌పోర్టుకు ఏం పేరు పెట్టాలో సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం కల సాకారం కాబోతోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటు కోసం చురుగ్గా జరగుతున్న ప్రక్రియలపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల - మిగతా3లో



## దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

- విద్యార్థులు ప్రశ్నించడం ఆ సిస్టమ్‌కు ఇష్టం లేదు
- ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు
- ఛాత్రోం కీ గూంజ్ ప్రచారంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశమంతా ఒక వ్యవస్థ చేతిలో బందీగా ఉందని ఆరోపణలు
- విద్యార్థులు ప్రశ్నిస్తున్నందుకు ఆ సిస్టమ్ వారిని భయపెడుతోందన్న కాంగ్రెస్ నేత



## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోభాల్
- దేశం అద్భుతమైన భవిష్యత్తు వైపు అడుగులేస్తోందని వెల్లడి
- 2047 వరకు ఉన్న సమయం నిజమైన 'అమృత కాలం' అని వ్యాఖ్య



## నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం!
- దేశాన్ని వీడుతున్న నైరుతి రుతుపవనాలు
- సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి తిరోగమనం ప్రారంభం
- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఐఎండీ ప్రకటన

## వ్యవసాయ రంగంలో

# అనూహ్య మార్పులు



- తెలంగాణపై సూపర్ ఎల్‌నినో ప్రభావం
- తెలంగాణ వ్యవసాయ రంగంపై సూపర్ ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపబోతోంది
- సాగు, దిగుబడులు భారీగా తగ్గనున్నాయి
- ఖరీఫ్ సీజన్ గణాంకాలు భవిష్యత్తు సాగు పద్ధతులకు పాఠంగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు

హైదరాబాద్

తెలంగాణలో ప్రధాన ఆహార పంట వరిపై సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపబోతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి పంట, సాగు, విస్తీర్ణం దిగుబడులు గణనీయంగా తగ్గిపోతుండటం రైతుల్లో సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖలు, పౌరసరఫరాల శాఖ గణాంకాల ప్రకారం, గత సంవత్సరం వానాకాలంతో పోలిస్తే ఈసారి ఖరీఫ్ వరిసాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలకుపైగా పడిపోయింది. 2025-26 ఖరీఫ్?లో తెలంగాణ ఆల్?టైం రికార్డుగా 67.57 లక్షల ఎకరాల్లో 148.3 లక్షల టన్నులు ఉత్పత్తి లభించింది. 2025-26 వానాకాలంలో 55 లక్షల 89 వేల 862 ఎకరాల్లో సాగై, 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. - మిగతా3లో



## టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

- బెంగాల్ ఉపఎన్నికల్లో టీఎంసీ పేరు, గుర్తు వాడొద్దన్న ఈసీ
- ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్

# నిధులు పక్కదారి

- పలు విద్యాసంస్థలపై విజిలెన్స్ తనిఖీలు
- రాజధాని నగరంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు
- బోగస్ అడ్మిషన్లతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని వివిధ కళాశాలలపై ఆరోపణ
- నేపథ్యంలో విజిలెన్స్ అధికారుల సోదాలు

మహాన్ న్యూస్

## గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ..

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19** పటాన్చెరు ఎం ఎల్ ఎ గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ షకీల్ (లడ్డు) ఆధ్వర్యంలో పటాన్చెరు మండలంలోని ఇంద్రేశం గ్రామంలో గల మదర్ థెరిసా వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేక్ కట్ చేయించి అనంతరం వారికి చీరలు అందించారు.. ఈ సందర్భంగా లడ్డు మాట్లాడుతూ మహిపాల్ రెడ్డి అన్న నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు సాధించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వీరా రెడ్డి,ఖాదర్ బేక్,జీవన్, రాజ్ కుమార్,ప్రశాంత్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు..




## పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు నిత్య కష్టజీవి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.....




**సెప్టెంబర్ 19 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇట్లు మీ మద్రి పృధ్వీరాజ్ బి.ఆర్ ఎస్ పార్టీ నాయకులు పటాన్చెరు నియోజకవర్గం.

## పటాన్చెరువు లో ఘనంగా శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు..



**ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** పటాన్చెరు ఎం ఎల్ ఎ గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా జె ఎసి ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్చెరు ఆటో స్టాండ్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ మహిపాల్ రెడ్డి యురాగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని రాబోయే రోజుల్లో మినిస్టర్ గా ప్రజల మద్యలోకి రావాలని ఆయన కోసం ఆటో యూనియన్ తరఫున పూర్తిగా శ్రమించి అన్న గెలుపుకు కృషిచేస్తామని అన్నారు..పేద ప్రజలకు అండగా ఉంటూ పటాన్చెరు ప్రజలను సొంత మనుషుల్లా చూసుకుంటున్నారని ఆయన నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని భగవంతుణ్ణి కోరారు.. ఈ కార్యక్రమంలో రమేష్,సాదిక్,జార్జ్,దత్తు,రాజు నాయక్,అక్బర్,రఫీక్, గోపి సింగ్,లక్ష్మణ్, బాబు రావు,అఫ్సర్,దత్తు రామ్ తదితరులు పాల్గొన్నారు..

## రిక్వెస్ట్ స్టాప్‌లో బస్సులు ఆపాలి



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబర్ 19:** దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో రిక్వెస్ట్ స్టాప్ వద్ద బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దుబ్బాక బస్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.రాజక్కపేటలో ప్రస్తుతం బస్సులను ఒకే బస్‌స్టాప్ వద్ద నిలుపుతున్నారని, గ్రామంలో రిక్వెస్ట్ స్టాప్ ఉన్నప్పటికీ అక్కడ బస్సులు ఆపడం లేదని యువకులు పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రిక్వెస్ట్ స్టాప్ వద్ద కూడా బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పర్స దేవయ్య, బిట్ల లక్ష్మణ్, గాంతుల కృష్ణ యాదవ్, కరికే నర్సింలు, అక్కల శివగౌడ్, శ్రీరామ్ అనిల్, పడిగే చింటు, కొమ్ము రమేష్ తదితరులు ఉన్నారు.

## అద్భుతమైన చికిత్స అందించి..

### పసి ప్రాణానికి పునర్జన్మనిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డిలిలి




**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19లి** నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చిన తల్లిదండ్రులు కేవలం 980 గ్రాముల బరువు ఉండటంతో పాటు లంగ్స్ కూడా డెవలప్ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు వెంటనే ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించిన జగ్గారెడ్డి 50 రోజులపాటు చికిత్స అందించి బిడ్డకు పునర్జన్మ నిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులు ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి 980 గ్రాముల బిడ్డ ప్రస్తుతం 1.6కిలోల బరువుకు చేరింది ఈ విషయం తెలిసి స్వయంగా ఆసుపత్రికి వచ్చి శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లను, యాజమాన్యాన్ని అభినందించిన జగ్గారెడ్డి సంగారెడ్డిలో ఇలాంటి అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు కాపాడటం గొప్ప విషయమని తెలిపిన జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది. ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డి అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు. సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం 50 రోజుల చికిత్స కు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.

## శస్త్ర చికిత్స చేయించుకున్న ముఠా గోపాల్ ఎమ్మెల్యేను పరామర్శించిన బి ఆర్ ఎస్ అగ్రశ్రేణి నాయకులు.




**మహా న్ న్యూస్ సెప్టెంబర్ 19 పత్రిక విలేకరి రవీందర్ గౌడ్.** సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని కోలుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే మూటగోపాలను పరామర్శించిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మనోధైర్యాన్ని ఇచ్చారు.

## దుబ్బాకలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు



**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబర్ 19:** దుబ్బాక పట్టణ కేంద్రంలో కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం చికోడ్ గ్రామానికి చెందిన భజన సంగం సభ్యులు భక్తి గీతాలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అక్కగారు స్వయంగా అన్నప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం చిన్నారుల కోసం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలియజేశారు.

## 11 రోజుల పాటు బైంసా నుండి బోసికి బస్సు సౌకర్యం కలిపించాలి



**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, సెప్టెంబర్ 19** నిర్మల్ జిల్లా తానూరు మండలంలో బోసి గ్రామంలో వెలసిన శ్రీ వరసిద్ధి కర్ర వినాయకునికి భక్తుల రద్దీ పెరుగుతుంది. అయితే మహారాష్ట్ర , కర్ణాటక మరియు తెలంగాణ చుట్టూ పక్కల నుండి రోడ్డు సౌకర్యం బాగా లేకపోవడం తో బోసి గణపతి 65 సంవత్సరాలు గడుస్తున్నా గణపయ్యకు అంగరంగ వైభావంగా పూజలు పొందుతూన్న బోసి శ్రీ వరసిద్ధి కర్ర గణపతి ప్రచుర్యం చెందకపోవడం వల్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు మరియు బస్సు సౌకర్యం లేకపోవడం వలన టూరిస్ట్ బస్సులు కూడా ఈ పక్కకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు పాలజీ గణపతి, మాటేగాం గణపతి కి వచ్చిన ఆదరణ ఈ గణపతికి రాకపోవడం బస్సు సౌకర్యం లేకపోవడం ఒక్క కారణంగా అయితే రోడ్డు సరిగా లేకపోవడం అని తెలుస్తుంది. దీనినీ దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలు కల్పించాలని భక్తులు మరియు బోసి గ్రామస్తులు కోరుతున్నారు.భక్తుల రద్దీ ఇంకా పెరిగే అవకాశం ఇంకా ఉంది అయితే బోసిగణపతి కి భక్తులు రావడానికి బస్సు సౌకర్యం లేక చాలా మంది భక్తులు రాలేక పోతున్నారు.మహారాష్ట్ర పాలజీ కి వేసిన్నని బస్సులు బోసి నుండి వెళ్లే సౌకర్యం చేయాలనీ భక్తులు కోరుతున్నారు. ⁼ఆజ యాజమాన్యం ఎలా అయినా బస్సులు సౌకర్యం కల్పించాలి అని కోరుతున్నారు.ముధోల్ నియోజకవర్గం మీూ గారు చొరవ తీసుకొని బైంసా నుండి బోసి నుండి పాలజికి వెళ్లే సౌకర్యం చేయాలని భక్తులుకోరుతున్నారు అలాగే బోసి నుండి పాలజికి వెళ్ళు రోడ్డు బాగుచేయించాలని భక్తులకు ఇబ్బంది లేకుండా చేయాలనీ బోసి గ్రామ ప్రజలు కోరుతున్నారు ⁼ఆజ యాజమాన్యం మహారాష్ట్రలోని పాలజీ గణపతికి వేసిన్నని ⁼ఆజ బస్సులు వయా బోసి నుండి వేయాలని కోరుతున్నారు.

## తెలుగు మీడియా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్చార్జి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్.




**మహాను న్యూస్ సెప్టెంబర్ 19 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న తెలుగు మీడియా ప్రతినిధులందరికీ తెలుగు మీడియా దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగు భాష సౌరభాన్ని నలు దిశల వ్యాపింప చేస్తూ సమాజానికి సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ప్రజా సమస్యలు సామాజిక ఆరోలు ప్రజల ఆకాంక్షలకు పాలకుల దృష్టికి తీసుక వెళ్లే బాధ్యతను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు మీడియా ప్రతినిధులకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ తెలుగు భాష తెలుగు మీడియా ప్రజల గొంతుక జై తెలంగాణ.

## బలవంతరాయ్ మెహతా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్



భారతీయ స్వాతంత్ర ఉద్యమకారుడు మరియు రాజకీయవేత్త బలవంతరాయ్ మెహతా గారి జననము 19 ఫిబ్రవరి 1900 రోజున మరణము 19 సెప్టెంబర్ 1965 రోజున భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసినాడు ఇతను సాహసోపేతమైన స్వాతంత్ర సమరయోధుడు సామాజిక కార్యకర్త పంచాయతీరాజ్ స్థానిక ప్రభుత్వం భావన మార్గదర్శకుడు ఇతను వరుడోలి సత్యాగ్రహ సైనికుడు రాజకీయ రాష్ట్రాల రంగపు స్వయం పాలన కోసం ప్రజల పోరాటంలో ఇతని అత్యున్నత సహకారం ఉంది ఇతని పేరు స్పష్టంగా ప్రజాస్వామ్య వికేంద్రీకరణలతో ముడిపడి ఉంటుంది ముఖ్యంగా బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులు ఆధారంగా దేశంలో అమలు పరచబడినది బాగా ప్రాచుర్యం పొందిన పంచాయతీరాజ్ శాఖ అనే విప్లవాత్మక కార్యక్రమంతో ఇతను ఖ్యాతి పొందాడు గుజరాత్ ముఖ్యమంత్రి అంతకుముందు డాక్టర్ జీవురాజమెహిత తరువాత హితేంద్రకే దేశాయ్ వ్యక్తిగత వివరాలు 19 ఫిబ్రవరి 1900 రోజున భావనగర్ గుజరాత్ భారతదేశం మరణము 19 సెప్టెంబర్ 1965 వయస్సు 60 సంవత్సరములు మరణ స్థలము సుతారి కచ్చః గుజరాత్ రాష్ట్రం భారతదేశ రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి సరోజబెన్ మొత్తం హిందూ ఫాదర్ ఆఫ్ పంచాయతీరాజ్ స్వాతంత్ర తరువాత ఇతను భారత దేశ లోక్సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యారు ఇతను పార్లమెంటు అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు ప్రణాళిక ప్రోడక్ట్ కమిటీ అధ్యక్షుడిగా భారతదేశం లోని రాష్ట్రాలలో మూడు అంచల వ్యవస్థ స్థాపన కోసం వెనుకైన విధానానికి ఒక అద్భుతమైన వేదికను ప్రవేశపెట్టాడు అందువలన ఇతను భారత దేశపు పంచాయతీ రాజ్ ఫాదర్గా ప్రశంసించబడ్డాడు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ను స్థాపించినాడు ఈరోజు బల్వంతరాయ్ మెహతా గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

## తాపీ ధర్మారావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



**తాపీ ధర్మారావు గారి జననము 19 సెప్టెంబర్ 1887 రోజున మరణము , 8 మే** 1973 తెలుగు రచయిత పత్రిక సంపాదకుడు తెలుగు భాషా పండితుడు హేతువాది నాస్తికుడు తాపీ ధర్మారావు జయంతి సెప్టెంబర్ 19ని తెలుగు మాధ్యమాల దినోత్సవం గా జరుపుకుంటున్నాము తాపీ ధర్మారావు 19 సెప్టెంబర్ 1887 రోజున ఒరిస్సాలో ఉన్న బెరహంపూర్ లో జన్మించినాడు తాపీ ధర్మారావు నాయుడు మరణము, 8 మే 1973 వయసు 85 సంవత్సరములు ఇతర పేర్లు తాతాజీ మృతి తల్లికోట రాజా వారి కళాశాలలో గణిత ఉపాధ్యాయుడు భాగస్వామి అన్నపూర్ణమ్మ పిల్లలు కుమార్తె లక్ష్మమ్మ బంగారమ్మ తర్వాత కవలలు పుట్టి చనిపోయినారు కుమారుడు మోహన్ రావు కీర్తిశేషులు అహోబలరావు చాణిక్య తల్లిదండ్రులు డాక్టర్ అప్పన్న తండ్రి నరసమ్మ తల్లి జీవిత చరిత్ర తాతాజీ గారి అసలు పేరు బండారు ధర్మారావు నాయుడు ఈయన పూర్వీకులు సైన్యంలో పనిచేసిన కొండారు వంశంలోని లక్ష్మన్న అనే వ్యక్తి సైనిక ఉద్యోగం నుండి తిరిగివచ్చి తాపీ పనిలో స్థిరపడ్డారు అందరూ ఆయనను తాపీ లక్ష్మయ్య అని పిలుస్తూ ఉండేవారు ఆయనకు ఒక కొడుకు లక్ష్మయ్యకి అప్పన్న అని మనవడు పుట్టాక కొడుకు కోడలు ఇద్దరు మరణించినారు దాంతో అప్పన్న శ్రీకాకుళంలో లక్ష్మన్న దగ్గరే పెరిగినాడు లక్ష్మన్నకు మనవడిగా బాగా చదివించాలని కోరిక కానీ అప్పన్నకు 5 సంవత్సరాల వయసులోనే లక్ష్మణ కూడా మరణించినాడు దాంతో అప్పన్న పోషణ భారం అంతా లక్ష్మయ్య మీదనే పడింది అప్పన్నకి బళ్ళు చేరినప్పుడు తాపీ లక్ష్మయ్య మనవడు అప్పన్న అని రాశారు అప్పుడే అతను అసలు ఇంటి పేరు అయినా బండారు మరుగున పడి తాపీ అని మారిపోయింది అప్పన్న శ్రీకాకుళంలో మెట్రిక్ పూర్తి చేసి మద్రాసులో వైద్య విద్య అభ్యసించినాడు అప్పన్న మంచి తెలివితేటలతో డాక్టర్ పరీక్షలు శ్రీకాకుళానికి తిరిగి వచ్చాడు అప్పన్న భార్య నరసమ్మ ఈ దంపతులకు ముగ్గురు కొడుకులు ఇద్దరు కూతుళ్లు కలిసి మొత్తం ఐదు మంది సంతానం వీరులో రెండవవాడు ధర్మారావు ధర్మారావు 19 సెప్టెంబర్ 1887 రోజున ప్రస్తుతం ఒరిస్సా లో ఉన్న బెల్హంపూర్ బరంపురం లో జన్మించినాడు ఈయనకు చిన్నప్పుడు ఢిల్లీ రావని కూడా పిలిచేవారు ఈయన ప్రాథమిక విద్యను విజయనగరం స్కూల్లో చదివాడు చిన్నప్పుడు గణితం బాగా చదివాడు మెట్రిక్యులేషన్ విజయవాడలో పర్లాకి మామిడిలో ఎఫ్ఎ వరకు చదువుకొని మద్రాసులోని వచ్చాయప్ప కళాశాలలో చేరారు పల్లకి మామిడిలో చదివే రోజులలో వ్యవహారిక భాషా వేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు కలికోట రాజవారి కళాశాలలో గణిత ఉపాధ్యాయులుగా పని చేసినాడు 19 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించినాడు మిత్రులతో కలిసి ఒక సంఘంగా ఏర్పడి అధ్యయనవాదం ప్రజా సమస్యలపై చర్చలు చేసినారు కొద్దిగా చిత్రకళ కూడా నేర్చుకున్న ధర్మారావు మిత్రులు వేసే నాటకాలకు రచన నిర్వహణ దీక్షాధారణ మొదలైన పనులను చేసేవాడు మ్యాజిక్ కూడా నేర్చుకుని అప్పుడప్పుడు ప్రదర్శించేవాడు అమితా బలశాలిగా పేరుగాంచిన కోడి రామ్మూర్తి నాయుడు ఈయనకు వ్యాయామ పంతులు ధర్మారావు 1904లో దూరపు బంధువైన అన్నపూర్ణముతో వివాహం జరిగింది అప్పటికి ఆయన మెట్టు పూర్తి చేశాడు తర్వాత చదవడానికి పర్లాకి మామిడి వెళ్ళాడు అది రాజా గారి పోషణలో నడుస్తున్న కళాశాల అక్కడ గిడుగు రామమూర్తి పంతులు చరిత్ర బోధించేవాడు తండ్రి సంపాద అంతంత మాత్రమే కావడం అన్న వైద్య విద్య ఇంకా పూర్తి కాకపోవడం వల్ల ఆయన కొన్ని ఉద్యోగాలు చేయవలసి వచ్చింది 1906లో ఒక సంవత్సరం పాటు టెక్కలి బరంపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేసినడు ఆర్థిక పరిస్థితి కొంచెం మెరుగయ్యాక రాజమహేంద్రవరంలో చేరడానికి వెళ్ళాడు కానీ అప్పుడే మద్రాస్ నుంచి వచ్చాయప్ప కళాశాలలో సీటు వచ్చింది అని తండ్రి తెలియజేయగా మిత్రులు సలహా మేరకు మద్రాస్ వెళ్లడానికి నిశ్చయించుకున్నాడు అక్కడ నుండి 1909 లో బిఎ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ అయ్యాడు మద్రాసు విద్యార్థి దశలు ఉన్నప్పుడే తమిళ సాయంత్రం పై ఆసక్తి పెంచుకొని శిలప్ప అధికారం మనమే కైలాయ్ కంబ రామాయణంలో అంటే పుస్తకాలు అధ్యయనం చేసినాడు పత్రిక రంగంలో లబ్ద ప్రతిష్టులైన నార వెంకటేశ్వరరావు తాపీ ధర్మారావు శిష్యులు ఇతని తొలి రచన 19 మనవి అనే పేరుతో పిలువబడిన పత్రిక నిర్వహణలో ఇతనికి మంచి పేరు వచ్చింది ఉండేవాడు సమదర్శిని జనవాణి కాగడా మొదలైన పత్రికలు ఇతని ప్రతిభకు నిదర్శనాలు తాపీ ధర్మారావు 1973 మే 8న మరణించినాడు తెలుగు సినిమా దర్శకులు తాపిచనిక్య తాపీ ధర్మారావు గారి కుమారుడు జీవితంలో ముఖ్య ఘట్టాలు 1187 సెప్టెంబర్ 19న జననము గంజాం జిల్లా బరంపుర 1903 మెట్రిక్ పరీక్షల కెళ్ళి యత్నం విఫలం 1904 మెట్రిక్ పరీక్షలు మొదటి శేనులు విజయం సాధించాడు విజయనగరం గురజాడను సుదూరంగా ప్యాసింజర్ 1904లో ఎఫ్ఏ పర్లాకిమిడి రాజా కళాశాలలో ప్రవేశం పర్లాకిమిడి జీవిత విశేషాలు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బొబ్బిలి రాజా ఉన్నప్పుడు తాపీ ధర్మారావు గారు ఆయన దగ్గర కార్యదర్శిగా పనిచేసినడు ఆంధ్ర రాష్ట్ర పత్రిక రచయితల మహాసభ జరిగినప్పుడు తాపీ వారి మొదటి అధ్యక్షుడు మాలపిల్ల చిత్రానికి కథ అందించినది గుడిపాటి వెంకటేశం టాపిక్ ధర్మారావుని గౌరవంగా తాతాజీ అని పిలిచేవారు పురస్కారాలు శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతి శంకరాచార్యులు వారి నుండి 1926లో ఆంధ్ర విశారద బిరుదు చీమకూరి వెంకట కవి రచించిన విజయ విలాసం కావ్యానికి చేసిన హృదయంలో అసలు వ్యాఖ్యకు 971లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది ఈరోజు తాపీ ధర్మారావు గారి జయంతి సందర్భంగా వాటికి మరొకసారి అభినందనలు శు భాకాంక్షలు మరియు అన్నయ్య వాళ్ళ అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్స్ అధ్యక్షుడు మరియు బిసి ఐఫ్సి కోడ్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సంఘ బాలు గారిచే శ్రమశక్తి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## విద్యా కాషాయీకరణను అడ్డుకోవడమే విద్యార్థుల ప్రథమ కర్తవ్యం కావాలి

**యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు డిమాండ్ లిలి-**




మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి **సెప్టెంబర్ 19** దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా వ్యవస్థను మత, కుల, రాజకీయ భావజాలాలకు వేదికగా మార్చకుండా శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక విలువలు, లౌకికత, సామాజిక న్యాయం ఆధారంగా విద్యను కొనసాగించాలని రెండో రోజు ప్లీనరీ సమావేశాల్లో డిమాండ్ చేశారు. రెండవ రోజు ప్లీనరీ సమావేశాలను ప్రారంభించడానికి ముందుగా ఆ సంఘ జెండాను రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి గారు ఆవిష్కరించారు అనంతరం ఈ ప్లీనరీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐకార్ మాజీ సైంటిస్ట్ , ప్రొఫెసర్ డా. సోమ మరల మాట్లాడుతూ దేశంలో విద్యా రంగంలో జరుగుతున్న మార్పులను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తూ, విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చింది...విద్య అనేది కేవలం పరీక్షల్లో మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునే జ్ఞానాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, సమానత్వ భావనను పెంపొందించాల్సిన సాధనం. విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని పెంచాల్సిన విద్యా వ్యవస్థలో చరిత్రను వక్రీకరించడం, శాస్త్రీయ అంశాలను పక్కన పెట్టడం, ఒకే రకమైన మతపరమైన లేదా రాజకీయ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దడం ప్రజాస్వామిక విద్యా స్ఫూర్తికి విరుద్ధమని యూఎస్ఎఫ్ఐ పేర్కొంది... దేశంలో అమలవుతున్న విద్యా విధానాలు, పాఠ్య ప్రణాళికలు, పాఠ్యపుస్తకాల మార్పులపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుతం కేంద్ర స్థాయిలో చీజూ--2020, చీజఖీ--2023 ఆధారంగా పాఠ్యప్రణాళికలు, పాఠ్యపుస్తకాల రూపకల్పన జరుగుతోంది. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా వాటిని స్వీకరించడం లేదా మార్పులు చేయడం జరుగుతోందని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది... చరిత్రను వాస్తవాల ఆధారంగా బోధించాలి : విద్యార్థులకు దేశ చరిత్రను సమగ్రంగా, ఆధారాలతో, వివిధ సామాజిక వర్గాల పాత్రలను గుర్తిస్తూ బోధించాలని యూఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. స్వాతంత్ర్యోద్యమం, సామాజిక సంస్కరణ ఉద్యమాలు, రాజ్యాంగ నిర్మాణం, కార్మిక--రైతు ఉద్యమాలు, మహిళా ఉద్యమాలు, దళిత--బహుజన పోరాటాలు వంటి అంశాలను విస్మరించకుండా చరిత్రను బోధించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. శాస్త్రీయ దృక్పథమే విద్యకు పునాది : మూఢనమ్మకాలు, అవాస్తవ ప్రచారాలు కాకుండా ఆధారాలు, పరిశోధన, ప్రయోగాలు, ప్రశ్నించడం, విశ్లేషించడం వంటి శాస్త్రీయ పద్ధతులకు విద్యలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. రాజ్యాంగంలోని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే బాధ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు గుర్తించాలని పిలుపునిచ్చింది.

విద్యార్థుల సమస్యలను పక్కనపెట్టి భావజాల రాజకీయాలు వద్దు: ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టళ్ల సమస్యలు, నిరుద్యోగం వంటి విద్యార్థుల అసలు సమస్యలను పరిష్కరించకుండా విద్యా విధానాలపై ఏకపక్ష మార్పులు చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగవచ్చని ఖూఖీ× పేర్కొంది. తెలంగాణలో కూడా విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులతో విస్తృత చర్చ జరగాలని కోరింది...తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్రంలో రూపొందుతున్న విద్యా విధానాలు శాస్త్రీయ, ప్రజాస్వామిక, లౌకిక విలువలకు అనుగుణంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఖూఖీ× తెలిపింది. తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ 2026లో సమగ్ర విద్యా విధానంపై నివేదిక సమర్పించిన నేపథ్యంలో కూడా విద్యార్థుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేసింది.. విద్యార్థుల ఐక్యతే ప్రత్యామ్నాయం : విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా కేవలం విద్యార్థి సంఘాలు మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, మేధావులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామికవాదులు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఖూఖీ× రాష్ట్ర కమిటీ పేర్కొంది...విద్యార్థులు తమ చదువుతో పాటు సమాజంలోని పరిణామాలను అర్థం చేసుకుని, తమ విద్యా హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామికంగా ప్రశ్నించాలని పిలుపునిచ్చింది. విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు ఉండాలి కానీ ద్వేషం ఉండకూడదని, తరగతి గదుల్లో ప్రశ్నలు ఉండాలి కానీ భయాలు ఉండకూడదని, విద్యలో శాస్త్రీయ ఆలోచన ఉండాలి కానీ మూఢనమ్మకాలకు స్థానం ఉండకూడదని ఖూఖీ× స్పష్టం చేసింది. "విద్యను మత, కుల, రాజకీయ ఆధిపత్యాలకు దూరంగా ఉంచి, ప్రతి విద్యార్థికి సమానమైన, శాస్త్రీయమైన, నాణ్యమైన విద్య అందించాలి. విద్యా కాషాయీకరణను అడ్డుకోవడం కోసం విద్యార్థులు ఐక్యంగా నిలబడాలి. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామిక విద్యా వ్యవస్థ నిర్మాణం కోసం ఖూఖీ× నిరంతరం పోరాడుతుంది" అని స్పష్టం చేసింది. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు, రాజేష్, చంద్రపురం మధు, పెద్ది సూరి, సందీప్, వెంకటేష్, గర్ల్స్ కన్వీనర్, రేణుక, సహాయ కార్యదర్శులు, నాగరాజు, గుడి కందుల రవి, తిరుపతి, జిల్లా నాయకులు అనిల్, తులసి, రుక్మిణి, ప్రియాంక, సాహితీ, ధరణి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ు. సందీప్ జిల్లా అధ్యక్షుడు

## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబర్ 19:** దుబ్బాక మున్సిపల్ పట్టణంలోని 17వ వార్డులో మహాదేవ సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వినాయకుడికి అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చాంద్ మియా, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా మల్లారెడ్డి,ప్రముఖ నాయకులు తుమ్మ భాస్కర్, పర్స కృష్ణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత ంంంంవాతావరణంలో,భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మహాదేవ సేన యూత్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం




మహా న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి **సెప్టెంబర్ 19** సంగారెడ్డి: హత్నూర మండలం సిరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలలకు విద్యను పొందే హక్కుతో పాటు, వారి రక్షణ కోసం అమలులో ఉన్న వివిధ చట్టాల గురించి వివరించారు. బాల్య వివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల రక్షణ,ూాజుూా చట్టం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలపై ఎలాంటి వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన జరిగినా దానిని దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు మరియు సోషల్ మీడియా దుర్వినియోగం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ూలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు వంటి సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోకూడదని సూచించారు. అలాగే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహా మరియు లోక్ అదాలత్ సేవల గురించి వివరించారు. అర్హులైన వారు ఎటువంటి ఖర్చు లేకుండా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, పరస్పర గౌరవం మరియు సామాజిక బాధ్యత వంటి మంచి విలువలను అలవర్చుకొని, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని శ్రీమతి బి. సౌజన్య గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భూపాల్ రెడ్డి, న్యాయవాది మరియు సిరిపురం గ్రామ సర్పంచ్, హత్నూర సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యాయపరమైన అంశాలపై తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యత పట్ల చైతన్యం పెంపొందించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్, చిరంజీవి సాయి చరణ్ గౌడ్ కూన.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్-- మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ మరియు కుమారుడు చిరంజీవి సాయి చరణ్ గౌడ్ కూన ఈరోజు గాజులరామారం విలేజ్ లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు ఇరువురు. ఈ సందర్భంగా వారు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరము ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని పండించారు అనంతరము ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సాయి చరణ్ గౌడ్ కూనలను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మండప నిర్వహణ కమిటీ సభ్యులతోపాటు స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి బాల్రాజ్ పెంటారెడ్డి సంజీవరెడ్డి యాదగిరి రాఘవేంద్ర గౌడ్ వంశీ గౌడ్ నరేష్ గౌడ్ కృష్ణారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి సాగర్ సుచిత్ర రెడ్డి మధుసూదన్ రెడ్డి దర్శన్ రెడ్డి నవీన్ గౌడ్ బుచ్చి కుమార్ దుర్గయ్య వాసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నషా(మత్తు) ముక్త్ యువ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.






**సెప్టెంబర్ 19 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సంకల్ప్ సమారోహ్ -- యువ ప్రతిజ్ఞ మరియు సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నశా(మత్తు) రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేసి, సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, చదువు, నైపుణ్యాలు, క్రీడలపై దృష్టి పెట్టాలి. మంచి లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి. నశా రహిత యువతే మన సమాజానికి బలం అని అన్నారు. యువత తమ భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకుని, సమాజ అభివృద్ధిలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

## సుచిత్ర మిత్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



**సుచిత్ర మిత్ర గారి జననము 19 సెప్టెంబర్ 1924 రోజున మరణము, 3 జనవరి** 2011 రోజున ఒక భారతీయ గాయని స్వరకర్త కళాకారుని రవీంద్ర సంగీత నిపుణురాలు బెంగాల్ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జీతాలు నిపుణురాలు ప్రొఫెసర్ మరియు కలకత్తా మొదటి మహిళా షరీఫ్ విద్యావేత్త ఆమె 1984 కొరకు రవీంద్ర భారతి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా మరియు రవీంద్ర సంగీత విభాగాధిపతిగా కొనసాగినారు మిత్ర బెంగాలీ చిత్రాలలో నేపథ్య గాయనిగా ఉన్నారు మరియు కొన్నింటిలో నటించారు కూడా మరియు చాలా సంవత్సరాలు ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ తో అనుబంధం కలిగి ఉన్నారు. నేపథ్య సమాచారం పుట్టింది 19 సెప్టెంబర్ 1924 రోజున గుజ్జండి బీహార్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 3 జనవరి 2011 రోజున వయస్సు 86 సంవత్సరములు మరణ స్థలము కలకత్తా పశ్చిమబెంగాల్ భారతదేశం శైలులు ప్లే బ్యాక్ సింగర్ రవీంద్ర సంగీతం వృత్తి గాయకురాలు సంవత్సరాలు చురుకుగా 1941 నుండి 2011 వరకు మిత్ర స్కాటిష్ చర్చ్ కాలేజ్ కలకత్తా విశ్వవిద్యాలయం మరియు భారతదేశంలోని పశ్చిమ బెంగాల్లోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు ఆమె కలకత్తా షరీఫ్ గా కూడా పనిచేశారు 2001 దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత మిత్ర జనవరి 3 2011 రోజున కలకత్తాలో గుండెపోటుతో మరణించినారు బాల్యం మిత్ర తండ్రి ప్రఖ్యాత సాహితివేత అయిన ముఖర్జీ జ్వరాసం కోలోని ఠాగూర్ కుటుంబం కుటుంబానికి సన్నిహిత సహచరుడు సుచిత్ర మిత్రాకు సంగీతంలో ఉన్న సహజ ప్రతిభను పంకజ్ ముల్లి క్ గుర్తించి ఆమెకు రవీంద్ర సంగీతంలో మొదటి పాఠం చెప్పాడు తన కుటుంబంలో అందరికన్నా చిన్నది కావడంతో సుచిత్ర మిత్ర తనం నుండే ఠాగూర్ పాటలు కవిత్వం పట్ల తన ప్రేమను పెంచుకుంది ఆమెకు సంగీతాన్ని పసిగట్టి అద్భుతమైన సామర్థ్యం అలాగే గాత్రం మరియు భావివ్యక్తికరణలో సహజమైన ప్రతిభ ఉండేది ఆమె గురుజుండి స్టేషన్ సమీపంలో ప్రయాణిస్తున్న రైలులో జన్మించింది అందుకే ఆమె ముందు పేరు గోజు సంగీత వృత్తి 1941లో సుచిత్రా మిత్ర శాంతినికేతన్ లోని సంగీత భవనంలో స్కాలర్షిప్ పొందారు అక్కడ ఆమె ఏందిరా దేవి చౌదరి శాంతి దేవుని ఘోష్ మరియు శైలజ రంజన్దర్ వంటి గొప్ప గురువుల వద్ద రవీంద్ర సంగీతం నేర్చుకున్నారు శాంతినికేతన్ నుండి డిప్లమా పొందిన తర్వాత సుచిత్ర మిత్రా 1945లో కలకత్తాకు తిరిగి వచ్చారు ఆమె కలకత్తా విశ్వవిద్యాలయం ఒక్క స్కాటిష్ చర్చ్ కాలేజ్ నుంచి చాలా డిగ్రీలు సంపాదించారు అదే సంవత్సరంలో ఆమె ద్వి జన్ రవితేజ అనే పేరును ప్రఖ్యాత చరిత్రకారులు మరియు ఠాగూర్ పండితుడు ప్రొఫెసర్ కాళిదాసు నాగు పెట్టారు సుచిత్ర నాయకత్వంలో రవితేజ కలకత్తాలో రవీంద్ర సంగీతంలోని ప్రముఖ పాఠశాలలో ఒకటిగా ఎదిగింది వ్యవస్థాపకరాలు మరియు ప్రిన్సిపాల్ ఆయన సుచిత్ర మిత్ర ఈ సంస్థ వెనుక ఒక క్రియాశీలక వ్యక్తిగా మరియు స్ఫూర్తిగా నిలిచారు ఠాగూర్ పాఠశాలలోని అంతర్లీనంగా ఉన్న సూక్ష్మ అంశాల పట్ల ఆమెకున్న అంకితభావం చిత్తశుద్ధి మరియు అవగాహన నిజంగా ప్రశంసనీయం సుచిత్ర ఠాగూర్ సంగీత రచనలకు వ్యాఖ్యాతగా మరియు ప్రదర్శకురాలుగా ఉండేవారు నాటిక ప్రదర్శన సినిమాలలో నటించిన చిత్రలేఖనం మొదలైన ప్రదర్శన కలలు ఆమెకు ఆసక్తి ఉన్న ఇతర విషయాలు మిత్ర రవీంద్ర నృత్య నాట్యాలను లేదా ఠాగూర్ నృత్య నాటకాలను నిర్మించినారు ఆమె వాటిలో చాలా బాటిలో నటించి నృత్యం చేశారు ఆమె వాల్మీకి ప్రతిభ వంటి రంగస్థలం నాటకాలు నృత్య నాటకాలలో మరియు తుఫాను ఘోష్ దర్శకత్వం వహించిన దహన్ వంటి చిత్రాలలో కూడా నటించినారు ఆమె ఇతర మేధోపరమైన సూక్తులతో కవిత్వం పట్టించడం చిన్న కథలు పద్యాలు మరియు పిల్లల గేయాలు రాయడం అరవింద చిత్రాన్ని ఆలపించడంలో ఉపయోగించే వ్యాకరణం మరియు పద్ధతులు లేదా ఠాగూర్ సంగీత సంతాయ శాస్త్రం వంటి ఆలోచనలను రేకెత్తించే అంశాలను వ్యాసాలు మరియు పుస్తకాలను ప్రచురించడం వంటివి ఉన్నవి స్వదేశంలో మరియు విదేశాలలో అన్ని వయస్సుల ప్రజలకు ఠాగూర్ పాటలు చిరస్థాయిగా నిలిపిన సామర్థ్యమే ఆమె గొప్ప విజయం గా చెప్పవచ్చు యూనియన్ మరియు హంగారికి ఆహ్వానించబడిన మిత్రాచ్ ఠాగూర్ సందేశాన్ని పాశ్చాత్తాం ప్రేక్షకులకు వ్యాప్తి చేశారు రవీంద్ర సంగీత బృందంలో కలిసి ఆమె అమెరికా మరియు కెనాల్లో ఠాగూర్ నృత్య నాటకాలను ప్రవేశించారు ఆమె రవీంద్ర సంగీతంపై బెంగాలీలో అనేక పుస్తకాలను రచించినారు మరియు ఇటీవల విద్యార్థులు మరియు పరిశోధకుల కోసం టాగూర్ పాటల విజ్ఞాన సర్వస్వాన్ని శంకనలం చేయడానికి తన ప్రదర్శనలు ప్రతిభ మరియు నైపుణ్యం ఇతరులలో రవీంద్ర సంగీతం పట్ల ప్రేమను పెంపొందించగల ఆమె సామర్థ్యంలో కలిసి భారత దేశంలోని ప్రదర్శన కలల ప్రపంచంలో ఆమె ఒక ప్రముఖ పేరుగా నిలబెట్టినారు మహమ్మద్ అలీ ఖాన్ ఆమెను రవీంద్ర సంగీత ప్రపంచంలోకి మార్గదర్శక గుర్తించినారు సుచిత్ర రవీంద్ర సంగీతంలో అత్యంత ప్రతిభవంతులలో ఒకరిగా పరిగణించబడ్డారు మరియు అంతకుముందు గుర్తింపుగా భారత ప్రభుత్వం శ్రీ పురస్కారాన్ని ప్రధానం చేసింది కనిక ఉపాధ్యాయ వేవభద్ర విశ్వన్ మరియు హేమంత్ బుక్ పాత్యాంతో కలిసి ఆమె అరవింద సంగీతంలో స్వర్ణ చతుష్టాన్ని ఏర్పాటు చేశారు వీరు రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలను ప్రాచుర్యంలోకి తీసుకువచ్చి కలను మరియు సాంస్కృతిక రంగాలలో చెరగని ముద్ర వేశారు జనాధరణ జనాదరణ పొందిన సంస్కృతిలో ఆమెపై అనేక జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్రాలను వాటిలో ఒకటి రాజా సేన్ తీసిన సుచిత్ర మిత్ర 1993 ఉత్తమ సాంస్కృతిక చిత్రంగా జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని గెలుచుకుంది 1989లో సుబ్రోధ్ ఘోష్ ఆమెపై సుచిత్రా మిత్ర ది అధర్ డాక్యుమెంటరీ అనే పేరుతో ఒక డాక్యుమెంటరీని రూపొందించినారు ఇది జీవిత చరిత్రకు సంబంధంలేని చిత్రం మరియు ఠాగూర్ తత్వాన్ని పునికి పుచ్చుకొని ఆమెలో వికసించిన కళాకారుని బయటకు తీసుకురావడానికి ప్రయత్నించింది ఈ చిత్రాన్ని బాంబే అంతర్జాతీయ లఘు చిత్రాలు మరియు డాక్యుమెంటరీల చలనచిత్రంలో ప్రదర్శించినారు కలకత్తాలోని టాగు రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఆమెకు రవీంద్ర తత్వాచార్య పురస్కారాన్ని ప్రధానం చేసింది కలకత్తాకు తొలి మహిళ షరీఫ్ అయ్యారు ఈరోజు సుచిత్ర మిత్రా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమస్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ కేవసీ గౌరవాధ్యక్షులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నా ఆత్మీయ సోదరుడు అరవింద్ కుమార్ గౌడ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న అరవింద్ కుమార్ గౌడ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అరవింద్ కుమార్ గౌడ్ పూర్తి పేరు అరవింద్ కుమార్ గౌడ్ ముద్దగొని జననము 19 సెప్టెంబర్ 1959 రోజున భారతీయ రాజకీయ నాయకుడు అతను తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరంలోని పురానాపూల్ లో జన్మించినాడు ఆయన తండ్రిగారు ప్రతాప్ లింగం ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా పని చేసినారు అరవింద్ కుమార్ గౌడ్ గారికి నలుగురు సోదరులు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోం శాఖ మాత్యులు తుల్లా దేవేందర్ గౌడ్ నా గురువు మాజీ హోంశాఖ మాత్యులు మా ప్రాంత వాసి మా మండల వాసి అందరికి సుపరిచితుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పదవులు నిర్వహించి ప్రపంచ స్థాయి అభివృద్ధిని చేసిన మా అన్నగారు నాకు రాజకీయ గురువు అయినటువంటి తుల్లా దేవేందర్ గౌడ్ గారికి మేనల్లుడు అరవింద్ కుమార్ గౌడ్ గారు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలుగుదేశం పార్టీ పెట్టిన అనంతరం 1989లో స్వర్గీయ కనిపించే దేవుడు నందమూరి తారక రామారావు గారి ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు అంతకుముందు నుండి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్నారు హిందూ ముస్లింల ఐక్యత కోసం చాలా కార్యక్రమాలు చేపట్టిన ఆయన చేసిన సేవలకు 1997లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ గారి చేతుల మీదుగా రాష్ట్రపతి అవార్డును అందుకున్నాడు ఆసిఫ్ నగర్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినాడు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న దేవేందర్ గౌడ్ గారికి మేనల్లుడు అత్యంత సన్నిహితులు మరియు అభివృద్ధి ప్రదాత విశ్వనగర్ విజేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు అమరావతి రాజధానిని అందనంత ఎత్తున అభివృద్ధి పరుస్తున్న ముందుచూపు ముఖ్యమంత్రివర్యులు మరియు దేవేందర్ గౌడ్ గారికి అత్యంత సన్నిహితుడు అరవింద్ కుమార్ గౌడ్ గారికి ప్రస్తుతం ముఖ్య నాయకులు ఇద్దరుఒకరు మాజీ హోం శాఖ మాత్యులు వారు మేనమామగా మరియు చంద్రబాబు నాయుడు గారు గారికి ముఖ్య అనుచరుడుగా ప్రస్తుతం పోలిటి బ్యూరో సభ్యులుగా కొనసాగుతున్న ముద్దగోని అరవింద్ కుమార్ గౌడ్ గారికి ముచ్చటగా పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రస్తుతం రాబోయే రోజులలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మన తెలంగాణ రాష్ట్రంలో 50 నుండి 60 ఎమ్మెల్యే సీట్లు పెరుగుతున్నందువలన మీరు ఒక ఎమ్మెల్యేగా టిడిపి తరఫున ఎన్నికై శాసనసభలో అడుగు పెట్టాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ మేనమామ గారికి అత్యంత సన్నిహితునిగా కర్నాటి మనోహర్ గా తెలియజేస్తూ ముద్దు ముద్దుగా ముద్దగొని అరవింద్ కుమార్ గౌడ్ గారు ఇలాంటి జన్మదినాలు మళ్లీమళ్లీ జరుపుకోవాలని ప్రజాసేవలో ముందుండాలని కోరుకుంటూ కుమార్ గౌడ్ గారికి అభినందనలు తెలుపుతూ నిన్ను అభిమానించే ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## నాగిరెడ్డిపల్లి గ్రామంలో రెండవ వార్డు శ్రీరామ్ సేన బాల గణపయ్య సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



కోహిర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ్ సేన బాల గణపయ్య గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలు ముగియడంతో గణేష్ మండలి సభ్యులు, భక్తులు కలిసి గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. నిమజ్జనానికి ముందు గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో యువత, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. భక్తుల నినాదాలు, గణేష్ భక్తి గీతాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులను గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మండలి సభ్యులను అభినందిస్తూ నిర్వహించారు. ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండలి సభ్యులు ఏర్పాట్లు చేయడం పట్ల గ్రామస్థులు అభినందనలు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రజలు, గణేష్ మండలి సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది

## బోయి భీమన్న గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



భోగి భీమన్న సామాజిక చైతన్యాన్ని ఆశించి రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్న చేసిన కవి రచయిత మారుమూల పల్లెలో దళిత పాలేరు ఇంట పుట్టి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పద్మభూషణ్ తో పాటు లెక్కకు మిక్కిలి గౌరవ సన్మానాలు అందుకున్న కవి బోయి భీమన్న పేదరికంతో పాటు అంటరానితనం వంటి దురాచారాలు చిన్నప్పటి నుంచి భీమన్నకు అనుభవమే సహజంగానే అతను వీటిని నిరసించారు అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన పుస్తకాన్ని తెలుగులోకి తర్జుమా చేసినారు భోగి భీమన్న 19 సెప్టెంబర్ 1911 మామిడి కుదురు తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించినారు మరణము 16 డిసెంబర్ 2005 రోజున వయస్సు 94 సంవత్సరంలో వృత్తి ఉపాధ్యాయుడు జీవిత భాగస్వామి నాగరత్నమ్మ సంతానం బోయి విజయభారతి తల్లితండ్రులు పుల్లయ్య తండ్రి నాగమ్మ తల్లి బాల్యం విద్యాభ్యాసం భీమన్న 19 సెప్టెంబర్ 1911 రోజున తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో ఒక హరిజన కుటుంబం లో పుట్టినాడు నాగమ్మ పుల్లయ్య ఇతని తల్లితండ్రులు వీరికి పాంచ పాండవులు మరియు ఐదుగురు మగ పిల్లలు ఒక ఆడపిల్ల జన్మించినారు పుల్లయ్య తన మగ పిల్లలకు వరుసగా ధర్మరాజు భీముడు హరిజనులు నక్రులు సహదేవుడు అనే పేర్లు పెట్టినాడు భీమన్న 1935లో బిఏ పరీక్ష లో ఉత్తీర్ణుడై 1937లో బిఈడి పూర్తి చేశాడు గుడిసెలు కాలిపోతున్నాయి గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది నువ్వు ఇలా ఒకటిలో భారత ప్రభుత్వం భీమన్నను పద్మభూషణ్ పేరుతో సత్కరించింది 2005 డిసెంబర్ 16న హైదరాబాదులో తుజిత్ శ్వాస విడిచినాడు ఉద్యోగం 19 సెప్టెంబర్ 1911 రోజున తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గ్రామంలో ఓ హరిజన కుటుంబంలో పుట్టిన ఇతని తల్లితండ్రులు తండ్రి పుల్లయ్య తల్లి నాగమ్మ వీరికి పాంచ్ పాండవులు ఐదుగురు మగ పిల్లలు ఒక ఆడపిల్ల జన్మించినాడు పుల్లయ్య తన మగ పిల్లలకు వరుసగా ధర్మరాజు భీమన్న అర్జునుడు సహదేవుడు అని పేరు పెట్టినాడు భీమన్న 1935లో వీఐ పరీక్షలు ఉన్నాయి 1937లో బిఈడి పూర్తి చేసినాడు గుడ్డలు కాలిపోతున్నాయి గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది 2001లో భారత ప్రభుత్వం భీమన్నను పద్మభూషణ్ పేరుతో సత్కరించింది పురస్కారాలు ఆంధ్ర విశ్వ కళా పరిషత్ వారిచే కళా ప్రపూర్ణ 1971 పద్మశ్రీ పురస్కారం 1973 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 1975 కాశీ విద్యాపీఠం గౌరవ డాక్టరేట్ 976 పద్మభూషణ్ పురస్కారం 2001 నాగార్జున విశ్వవిద్యాలయం 1991లో తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్య విశిష్ట పురస్కారం తంగిరాల కృష్ణ ప్రసాద్ అవార్డు ఈరోజు బోయి భీమన్న గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తున్న శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ మనోహర్ మహేష్ మీ అందరి వాడు మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## భజరంగ్ దళ్ టీమ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:** 19-9-2026.కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ధార్ కుబీర్ గ్రామంలోని భజరంగ్ దళ్ టీమ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి వారు గణనాథుని ప్రత్యేక హారతి పాటలు పాడారు.ముందుగా మహిళలు వినాయకుడిని భక్తి శ్రద్ధలతో మంగళ హారతులతో పాటలు పాడుతూ ధూప దీప నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి, గ్రామ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ, వర్షాలు బాగా కురిసి సిరుల పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు అందరూ గ్రామస్తుల సహకారంతో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా వృద్ధులు, మహిళలు, పిల్లలు, యువకులు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. సామాజిక ఉద్యమ నమస్కారాలతో మీ కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా, దండోరా కార్యకర్త.

## తెలంగాణ రక్షణ సేన నిర్మల్ నియోజకవర్గం ఇన్చార్జిగా డాక్టర్ చంద్రప్రకాష్ మాల్వే గారిని.




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :** 19-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నియమించినట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు హైదరాబాదులో పార్టీ కార్యాలయం నందు నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నిర్మల్ జిల్లా అధ్యక్షులు లోకిని రాము గారు మరియు సీనియర్ మాజీ మంత్రివర్యులు బుడ జనార్ధన్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్రకాష్ మాల్వే గారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఇచ్చిన బాధ్యతను నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

## బాసర మండలం టాక్లి గ్రామంలో నూతన ఏంఅర్పిఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

కల్లెడ సాయి మాదిగ

ఏంఅర్పివిఎస్ నిర్మల్ జిల్లా, దండోరా కార్యకర్త.

**మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక** తేదీ 19-09-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్ నిర్మల్ జిల్లా బాసర మండలం టాక్లి గ్రామంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మన జాతి కులస్తులను కలుపుకొని సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సంభాషణ అనంతరం నూతన ఏంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నిర్మాణాన్ని నియమించటం జరిగింది. ఏంఆర్పిఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీ సమావేశం. ఏంఆర్పిఎస్ టాక్లి గ్రామ కమిటీ సమన్వయ కర్తలు. షెల్కె సురేష్ ,మాదిగ షెల్కె గణేష్ మాదిగ. ప్రజా సంక్షేమమే లక్ష్యం. వర్గీకరణతో ఉద్యమం ఆగదు. ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యం. సమాజ ప్రయోజనాల కోసమే ఏంఆర్పిఎస్ ఉద్యమం.
కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా దండోరా కార్యకర్త ఆధ్వర్యంలో గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నూతన యువకుల్ని ప్రోత్సహించి టాక్లి గ్రామంలో ఏంఆర్పిఎస్ ,అనుబంధాల కమిటీలను ఏర్పాటు చేయటం జరిగింది. కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ దండోరా కార్యకర్త నిర్మల్ జిల్లా హాజరై నూతన నిర్మాణం అనేది భావితరాల భవిష్యత్తును కాపాడే దిశగా ముందుకు సాగాలని అన్నగారు యువకుల్ని ప్రోత్సహించి ముందుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో యువకులే మన ఏంఆర్పిఎస్ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేసిన పోరాటాలు పోరాటాల ఫలితం విజయాలను తెలియజేసి మన జాతిని ఐక్యమత్యంతో ముందుకు వెళ్లేలా చదువుకున్న యువకులకే సాధ్యమవుతుంది అనే కోణంలో ఆలోచించి నూతన నిర్మాణంలో నవయువకులు ముందుకు వచ్చేలా నిర్మాణం జరగాలని చెప్పటం జరిగింది. ముందుగా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి గురించి ఆయన చేసిన పోరాటాల గురించి ఆ పోరాటాల వల్ల సాధించిన పథకాల గురించి ఆ పథకాల వల్ల ఈరోజు మాదిగ జాతి మాత్రమే కాకుండా అన్ని కులాల వారు లబ్ది పొందుతున్నారని ఒక్కొక్కటి వివరంగా తెలియజేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్, వృద్ధుల పెన్షన్, అలాగే ఎస్సి ఎస్టి చట్టం ఎలా సాధ్యమయ్యాయి, అలాగే ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ వల్ల పొందే లాభాలు అన్నగారి పోరాటం గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా / టాక్లి గ్రామం మన జాతి కులస్తులు నూతన గ్రామ ఏంఆర్పిఎస్ కమిటీ నిర్మాణాలను వాళ్ళ ఐక్యమత్యంతో నియమించడం జరిగింది. 1. అధ్యక్షులు - షెల్కె గణేష్ మాదిగ శిఇంటర్ రిఏంఅర్పిఎస్ రి 2. అధికార ప్రతినిధి - ఇందుర్ మోతిరం (10ష్ట్ర) ఏంఅర్పిఎస్ రి 3. ప్రధాన కార్యదర్శి-1 - షెల్కె దేవిధాస్ (ఇంటర్ ) మహాజన



సోషలిస్టు పార్టీ రి 4. ప్రధాన కార్యదర్శి-2 - మహాజన సోషలిస్టు పార్టీ -షెల్కె సాయినాథ్ 5. ఉపాధ్యక్షులు-1 అధ్యక్షులు - షెల్కె గంగ ప్రసాద్ (ఇంటర్ ) 6. ఉపాధ్యక్షులు-2 - షెల్కె ఉదయ్ కిరణ్ (ఇంటర్ ) 7. ఉపాధ్యక్షులు-3 - షెల్కె జయవంత్ 8. కోశాధికారి ఇందూర్ బుమన్నా 9. కార్యదర్శులు-1 - షెల్కె సురేష్ -శిఇంటర్ రి 10. కార్యదర్శులు-2 - షెల్కె ప్రభుదాస్ శి10ఎ రి 11. కార్యదర్శులు- షెల్కె ప్రభుదాస్ (డిగ్రీ ) 12. కార్యదర్శులు-4 -షెల్కె శేషురావు (10ష్ట్ర) 13. సహాయ కార్యదర్శులు-1 - షెల్కె అతీష్ - (డిగ్రీ ) 14. సహాయ కార్యదర్శులు-2 - షెల్కె సాయినాథ్ (డిగ్రీ ) 15. సహాయ కార్యదర్శులు-3 ఏంఆర్పిఎస్ -షెల్కె దశరథ్ (ఇంటర్ ) 16. సహాయ కార్యదర్శులు-4 -షెల్కె సంజు -ఏంఆర్పిఎస్ , 17. సహాయ కార్యదర్శులు-5 - ఏంఆర్పిఎస్ , షెల్కె శ్రీపాల్ 18. కార్యవర్గ సభ్యులు - షెల్కె స్వరూప్ (ఇంటర్ ) అలాగే టాక్లి బి గ్రామం మన జాతి సోదరుడు షెల్కె విష్ణు గారు గ్రామ సర్పంచ్ గా పదవిలో ఉన్నందున.. షెల్కె విష్ణు గారికి మరియు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా ఎన్నుకున్న వారికి కూడా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పక్షాన ఆత్మీయ సన్మానం చేయటం జరిగింది ?? నూతన గ్రామం ఏంఆర్పిఎస్ , కమిటీలుగా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నియమించటం జరిగింది. ఇందులో లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామ వాసి ఏంఆర్పిఎస్ మండల నాయకుడు లింగన్న మాదిగ గారు కల్లెడ సాయి మాదిగతో నూతన నిర్మాణాలను బలపరచటంలో భాగమవ్వటం జరిగింది. జై మాదిగ జై మందకృష్ణ మాదిగ అని నినాదాలు ఇస్తూ అన్నగారికి పాదాభివందనం చేసుకోవటం జరిగింది. సామాజిక ఉద్యమ నమస్కారాలతో మీ కల్లెడ సాయి మాదిగ ఏంఆర్పిఎస్ నిర్మల్ జిల్లా, దండోరా కార్యకర్త.

# దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీగా ఉందని, విద్యార్థులు ప్రశ్నలు అడగడం కూడా ఆ వ్యవస్థకు ఏ మాత్రం ఇష్టం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం రోజు మధ్యప్రదేశ్ ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోం కీ గూంజ్ (విద్యార్థుల గొంతుక) కార్యక్రమంలో ఆయన విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా వ్యవస్థ, దేశంలోని సంస్థల పనితీరుపైనా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులే దేశ భవిష్యత్తు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. విద్యార్థుల్లేకుండా ఏ దేశమూ గొప్పగా ఎదగలేదని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడగడం, వ్యవస్థను ప్రశ్నించడం అనేది ప్రజాస్వామ్యానికి అవసరమని, కానీ ఇక్కడ విద్యార్థులు ప్రశ్నలు అడగటం వల్లే వ్యవస్థ వారిని భయపెడుతోందని రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని ముఖ్యంగా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల ఎదుగుదల, దేశంలోని వ్యాపార రంగంలో కొందరి ఆధిపత్యం, న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల పనితీరుపైనా ప్రశ్నలు అడుగుతారని రాహుల్ గాంధీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి, అంధభక్తుకు ఉన్న వ్యత్యాసం గురించి రాహుల్ స్పష్టంగా వివరించారు. 'విద్యార్థి నిరంతరం ప్రశ్నలు అడుగుతాడు. కొత్త విషయాల్ని తెలుసుకోవాలనే కుతూహలంతో ఉంటాడు. విద్యార్థి కాబట్టే అమిత్ షా కుమారుడు క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఎలా అయ్యాడు? ఇద్దరు వ్యక్తులు దేశంలోని వ్యాపారాలన్నింటినీ ఎలా కబ్జా చేశారు? న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం తమ బాధ్యతల్ని ఎందుకు సరిగా నిర్వహించడం లేదు.' అని ప్రశ్నిస్తున్నాడని రాహుల్ అన్నారు.



అదే అంధభక్తు గురించి ప్రస్తావించిన రాహుల్ గాంధీ- 'అంధభక్తుడు ఎలాంటి ప్రశ్నలు అడగడు. మోదీని విష్ణువు అవతారంగా భావిస్తూ తనదైన ఊహా ప్రపంచంలో బతుకుతాడు. అంధ్‌భక్త్ పిరికివాడు. మన పాఠశాలలు, కాలేజీల పరిస్థితి ఎందుకు దిగజారింది? మౌలిక సదుపాయాలు ఎందుకు దెబ్బతిన్నాయి? ప్రశ్నాపత్రాలు ఎందుకు లీక్ అవుతున్నాయో అంధ్‌భక్త్ ఎప్పటికీ ప్రశ్నించడు.' అని రాహుల్ అన్నారు. అందుకే ప్రశ్నలు అడిగే విద్యార్థుల్ని కాకుండా, అసలేం ప్రశ్నలు వేయకుండా నమ్మే వ్యక్తుల్ని వ్యవస్థ కోరుకుంటోందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సంతోషంగా లేరని, అసౌకర్యంగా, ఒత్తిడిలో ఉన్నారని, వారి భవిష్యత్తుపై వారికి స్పష్టమైన నమ్మకం కూడా కనిపించట్లేదని అన్నారు.

**ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు: రాహుల్ గాంధీ**

ఇదే సమయంలో దేశంలోని ప్రస్తుత వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేస్తూ- ఈ వ్యవస్థ వెనుక ఆరుగురు కీలక వ్యక్తులు ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో పాటు పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీల పేర్లను ప్రస్తావిస్తూ వీరే వ్యవస్థను నడిపిస్తున్నారని ఆరోపించారు. అజిత్ డోభాల్ సోషల్ మీడియా సహా అనేక వ్యవస్థల్ని నియంత్రిస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలపై నిఘా పెట్టి సమాచారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా కు చేరవేస్తారని ఆరోపించారు. ఇంకా వివిధ సంస్థల్లో తమకు అనుకూల వ్యక్తులనే వ్యవస్థ నియమించుకుందని మండిపడ్డారు. మోహన్ భాగవత్ సిద్ధాంతపరమైన అంశాల్ని పర్యవేక్షిస్తారని, ఇంకా అంబానీ, అదానీ వ్యవస్థకు ఇరువైపులా ఆర్థిక శక్తులుగా ఉన్నారని అన్నారు.

తన ప్రసంగంలో ఇంకా ఇతర సమస్యలపై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇంకా సుమారు లక్ష పాఠశాలలు మూతపడ్డాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. మూతపడ్డ పాఠశాలల్లో 55 శాతం ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత వంటి అంశాలపై విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఛాత్రోం కీ గూంజ్ ప్రచారం ద్వారా కాంగ్రెస్ విద్యార్థులు, యువత సమస్యల్ని తెలుసుకుంటోంది. ముఖ్యంగా పలు పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలు, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న ఫీజులు, ఉద్యోగ నియామకాల్లో సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై పోరాడుతోంది. ఇప్పటికే కొద్ది నెలలుగా రాహుల్ గాంధీ దేశంలోని పలు నగరాల్లో (కోటా, డేహ్రాదూన్, ప్రయాగ్‌రాజ్, పుణె) ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు.

# నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

భారతదేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం ముగింపు దశకు చేరుకుంది. దేశంలో రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. 2026, సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు వెనక్కి వెళ్లినట్లు భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. సాధారణంగా సెప్టెంబర్ 17 నాటికే రాజస్థాన్ నుంచి ఈ నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ ఏడాది 2 రోజులు ఆలస్యంగా తిరోగమనం ప్రారంభమైంది. ఐఎండీ ప్రకారం రాబోయే 3 నుంచి 4 రోజుల్లో రాజస్థాన్‌లోని ఇతర ప్రాంతాలతో పాటుగా పంజాబ్, కచ్, సౌరాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి కూడా ఈ రుతుపవనాలు వెనక్కి వెళ్లడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

**జూన్ 4న కేరళలోకి ఎంట్రీ- జులై 9న దేశమంతటా విస్తరణ**

ఇక ఈ ఏడాది జూన్ 4న కేరళలోకి తొలుత నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తర్వాత క్రమక్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. జులై 9 నాటికి దేశం మొత్తం రుతుపవనాలు వ్యాపించాయి. ఇప్పుడు సెప్టెంబర్ మూడో వారంలో పశ్చిమ రాజస్థాన్ నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. అయితే ఈ సారి నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశవ్యాప్తంగా వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. ఐఎండీ డేటా ప్రకారం జూన్ 4 నుంచి సెప్టెంబర్ 19 వరకు దేశవ్యాప్తంగా చూస్తే వర్షపాతం లోటు 15 శాతంగా ఉంది. వర్షపాతం లోటు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దక్షిణ ద్వీపకల్పం ఉంది. దేశంలోనే అత్యధికంగా



ఇక్కడ ఏకంగా 29 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

**ఒక్క జులైలోనే అధిక వర్షపాతం నమోదు**

ఈ రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు జులై నెలలో మాత్రమే అధిక వర్షపాతం నమోదైంది. అంటే ఈ ఒక్క నెలలోనే సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షపాతం (సర్‌ప్లస్) నమోదైందన్నమాట. జులై నెలలో సగటు సాధారణ వర్షపాతం 280.5 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది జులైలో ఏకంగా 283.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంతకుముందు జూన్ నెలలో పరిస్థితి భిన్నంగా ఉంది. వాస్తవానికి రుతుపవనాలే పలు ప్రాంతాల్లో కాస్త ఆలస్యంగా వచ్చాయంటే, వర్షాలు కూడా అంతంత మాత్రంగానే కురిశాయి. సాధారణంగా జూన్‌లో 165 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 106.8 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో జూన్ నెలలో దేశవ్యాప్తంగా చూస్తే 35 శాతం లోటు వర్షపాతం (డెఫిసిట్) నమోదైంది.

గత నెల ఆగస్టులో కూడా పరిస్థితులు ఏమంత మెరుగ్గా లేవు. ఆగస్ట్ 31న ఐఎండీ నెలవారీగా విడుదల చేసే డేటా ప్రకారం చూస్తే ఆగస్టులో దేశవ్యాప్తంగా 213.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఆగస్ట్ నెలలో నమోదైన ఏడో అత్యల్ప వర్షపాతం ఇదే కావడం గమనార్హం.

**ఎల్‌నినో ఎఫెక్ట్‌తోనే లోటు వర్షపాతం**

ఈ 2026 ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం తగ్గడానికి ప్రధాన కారణాల్లో పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడటం. సదర్న్ ఆసిలేషన్ (జుచీూా) అనే వాతావరణ వ్యవస్థలోని 3 దశల్లో ఈ ఎల్‌నినో ఒకటి. ఇక్కడ పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులతో పాటు ఇంకా వాతావరణ మార్పులు కూడా సంభవించే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల వర్షపాతాలు తగ్గడమే కాకుండా వాతావరణంలో వేడి విపరీతంగా పెరుగుతుంది. సకాలంలో వర్షాలు కురవవు. అదే విధంగా అకాలంగా ఉరుములు, మెరుపులు సహా వడగండ్ల వానలకు దారితీస్తుంది. కొన్ని చోట్ల కురవాల్సిన దాని కంటే తక్కువగా, కొన్ని చోట్ల అకాలంగా కురుస్తుంటాయి. రుతుపవనాలు ముగిసే సమయంలో అకస్మాత్తుగా భారీ వర్షాలు కూడా పడే ప్రమాదం ఉందని గతంలోనే ఐఎండీ హెచ్చరించింది. ఇక ఎల్‌నినోకు వ్యతిరేకంగా ఉండే దశను లా నినా (ఝు చీఱఅఝు) అని పిలుస్తారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. మధ్యలో న్యూట్రల్ ఫేజ్ కూడా ఉంటుంది.

## కొండపల్లి కోటేశ్వరమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



కొండపల్లి కోటేశ్వరమ్మ నవల రచయిత్రి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము, 5 ఆగస్టు 1918 రోజున జన్మించినారు మరణము 19 సెప్టెంబర్ 2018 రోజున ప్రముఖ కమ్యూనిస్టు ఉద్యమకారిణి మహిళా హక్కుల పోరాట యోధురాలు రచయిత్రి జననము జన్మస్థలము, 5 ఆగస్టు 1918 రోజున పామర్రు కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణము 19 సెప్టెంబర్ 2018 రోజున వయసు 100 సంవత్సరములు మరణ స్థలము మద్దిలపాలెం విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నివాస ప్రాంతం విశాఖపట్నం ప్రసిద్ధి కమ్యూనిస్టు ఉద్యమకారని మహిళ హక్కుల పోరాట యోధురాలు రచయిత్రి మతం హిందు జీవిత విశేషాలు ఈమె కృష్ణాజిల్లా పామర్రు లో 1918 ఆగస్టు 5వ తేదీన జన్మించినారు ఆమెకు బాల్య వివాహమై ఏడేళ్ల వయసు వచ్చేసరి కల్లా భరత మరణించి బాల్య వితంతు అయింది తల్లితండ్రులు తమ తప్పు సరిదిద్దుకునేందుకు హోమీ చదివించినారు కుటుంబంలో పరిస్థితులు ఆమెను చిన్నతనంలోనే జాతీయ ఉద్యమం వైపు ఆకర్షితురాలను చేశాయి క్రమేపి అప్పుడప్పుడు విస్తరిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమంలోనూ సంబంధాలు పెరిగాయి కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడైన కొండపల్లి సీతారామయ్య ఆమెని వివాహం చేసుకుంటానని ముందుకు వచ్చాడు గ్రామస్తులు వితంతువును పునర్వివాహం అని దీని వ్యతిరేకిస్తున్న కుటుంబ సభ్యులకు సమ్మతిపై సీతారామయ్యతో కోటేశ్వరమ్మ వివాహం జరిగింది సీతారామయ్యతో వివాహ అనంతరం కమ్యూనిస్టు ఉద్యమంలో మరింత చురుకుగా ఆమె పని చేసింది పురుషులు వేశ్యలు తప్ప మహిళలు నాటకాల్లో స్త్రీ పాత్రలు వెయ్యని రోజుల్లో మాభూమి కన్యాశుల్కం వంటి నాటకాల్లో ఆమె నటించి పార్టీ కార్యకర్తగా ఎంతో కృషి చేసింది ఈ దిశలో ఆమెకు కుమార్తె కరుణ కుమారుడు చంద్రశేఖర్ ఆజా జన్మించినాడు పార్టీ పనుల వల్ల ఆమె జైలు శిక్ష కూడా అనుభవించింది 1948 తర్వాత కమ్యూనిస్టు పార్టీని భారత ప్రభుత్వం నిషేధించినప్పుడు బందరు ఏలూరు విశాఖపట్నం పూరి నాగపూర్, రాయచూరు గొందియా వంటి ప్రాంతాలు సంచరిస్తూ భర్త పిల్లలను దూరమై అజ్ఞాత జీవితాన్ని గడుపుతూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీకి పనిచేసింది నిషేధం ఎత్తివే శాఖ పార్టీ కార్యకర్తగా ఊరు ఊరు తిరిగి జెండా భుజాన వేసుకోండి పురస్కారాలు 2002 ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయిత సంఘం గుంటూరు జిల్లా శాఖ వారిచే అమరజీవి పలుకుల వెంకట శివయ్య సాహితీ పురస్కారం తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం 2013 జూలై 13 వ తేదీన 2016 విర్దన వారధి పుస్తకాన్ని ఆవిష్కరించినారు మరణము విశాఖ పట్టణం నగరం మద్దిలపాలెంలోని కృష్ణ కాలేజీ ఎదురుగా మనవరాలు అనురాధ ఇంట్లో ఉంటున్న కోటేశ్వరమ్మకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది కేర్ ఆస్పత్రిలో చేర్పించిన పరిస్థితి విషమించడంతో 2018 సెప్టెంబర్ 19వ తేదీన బుధవారం వీకో జామున ఇంటి వద్ద తుది శ్వాస విడిచారు కోటేశ్వరమ్మ మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఆంధ్ర మెడికల్ కళాశాలకు అప్పగించినారు ఈరోజు కొండపల్లి కోటేశ్వరమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమకా నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

రానున్న 20 ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ధీమా వ్యక్తం చేశారు. దేశం భారీ మార్పులతో అద్భుతమైన భవిష్యత్తు వైపు దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత జీడీపీ రానున్న రెండు దశాబ్దాల్లో 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని డోభాల్ వెల్లడించారు. ప్రధాని మోదీ చెప్పినట్లే 2047 వరకు ఉన్న సమయం నిజంగా 'అమృత కాలం' అని ఆయన అభివర్ణించారు. ఇలాంటి పరివర్తనాత్మక యుగంలో జీవిస్తున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రసంగించారు.

"నేటి యువతరం ముందు ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీ ముందు తరాల వారు బానిసత్వంలో మగ్గిపోతూ ఎన్నో కష్టాలు పడ్డారు. ఇప్పుడు మీ ముందున్నటువంటి అవకాశాలు వారికి రాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు మీ కోసం మరింత అనుకూలంగా మారాయి. వృద్ధి సాధించడంలో ఏ దేశానికైనా సాంకేతికత అత్యంత కీలకమైన చోదక శక్తిగా ఉండే దశలోకి మీరు అడుగుపెడుతున్నారు. సమయం మీకు అనుకూలంగా ఉంది. మీలో అపారమైన శక్తి ఉంది. మీ ముందు ఇంకా ఎన్నో దశాబ్దాల భవిష్యత్తు ఉంది. రానున్న ఆరు, ఏడు దశాబ్దాల కాలంలో మీరు ఎన్నో అద్భుతాలను సాధించగలుగుతారు. అంతేకాదు, మీ జీవిత ప్రయాణంలో శ్రీరాముడి వలే ధైర్యంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే, రాముడు చూపించిన ధైర్యసాహసాల కారణంగానే రాక్షస సంహారం కోసం విశ్వామిత్ర మహర్షి ఆయన్ను ఎంచుకున్నారు."

**'సొంత విధానాన్ని రూపొందించుకోవాలి'**

ఒక నాయకుడిగా ఎదగడానికి సొంత విధానాన్ని రూపొందించుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం చాలా కీలకమని అజిత్ డోభాల్? పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభ రోజుల్లో సిక్కింలో పనిచేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. "అప్పట్లో నేను ఐపీఎస్ అధికారిగా ఉన్న సమయంలో సిక్కింలో ఇంటెలిజెన్స్ ఇన్‌ఛార్జ్‌గా నన్ను నియమించారు. ఆ వృత్తికి నేను కొత్త. అంతేకాదు, అప్పుడు సిక్కిం ఇంకా భారత్?లో పూర్తిగా విలీనం కాలేదు. ఆ ప్రక్రియ జరుగుతోంది. ఆ సమయంలో, సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించడం, పీఎల్ఏ కదలికలు, చైనా సైన్యం కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించడం వంటి బాధ్యతల్లో ఒకటిగా ఉండేవి. ఒకసారి, సరిహద్దు ప్రాంతంలో ఇంటెలిజెన్స్ మిషన్ (గూఢచారి కార్యకలాపం) చేపట్టాం. ఆ సమయంలో సరిహద్దు దాటించి వెళ్లిన ఒక నిఘా బృందం నిర్ణీత సమయంలోగా తిరిగి రాలేకపోయింది. వాళ్లు, అసలు బతికి ఉన్నారో లేదో, వారికి ఏమైందో తెలియకపోవడం వృత్తిపరంగానే కాకుండా మానవీయ కోణంలో కూడా నాకు తీవ్ర ఆందోళన కలిగించింది. అప్పుడు నాకు ప్రధాన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు కొంతమందిని అవతలి వైపుకు పంపావా?' అని పై అధికారి నన్ను ప్రశ్నించారు. నేను, 'నాకు తెలియదు. వారు ఇప్పటికే రావాల్సింది, కానీ రాలేదు' అని చెప్పాను. అప్పుడు ఆయన, 'వారు ఇప్పుడు చైనా అదుపులో ఉన్నారు' అని చెప్పారు. ఆ తర్వాత చైనా వాళ్లు వారిని పట్టుకుని విచారించి చర్చలు లేదా ఒప్పందం తర్వాత తిరిగి పంపించారు. అనంతరం ఆ విషయంపై విచారణ చేపట్టారు. ఆ సమయంలో నా కెరీర్ ముగిసిపోయిందని భావించా. మళ్లీ కొత్త కెరీర్ మొదలుపెట్టాల్సి వస్తుందని అనుకున్నా. కానీ, అందులో నా తప్పేమీ లేదని తేలింది" అని డోభాల్? పేర్కొన్నారు.

## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తోందని, ఇందులో యువత పాత్ర చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) దేశ యువతకు కొత్త కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని అన్నారు. కొత్త మార్కెట్లకు భారత వ్యాపారులు చేరుకోవడంతో పాటు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాల ఆధారంగా కొత్త